manachourasta

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 189 | శుక్రవారం | 27.12.2024


## అతివలకు.. ఆహ్వానం

**సంక్రాంతి** అంటే సరదాల పండుగ.. తెలుగువారి ఇండ్ల ముంగిళ్లలో ఆనందం నింపే వేడుక.. ఈ పర్వదినానికి అసలైన శోభ తెచ్చేది రంగవల్లులు.. ఆడపడుచులు తమ ప్రతిభను ఇంటి ముంగిళ్లలో ముగ్గులుగా వేసి రంగులు అద్ది ఈ పండుగను మరింత వైభవోపేతం చేస్తారనడంలో అతిశయోక్తి లేదు. అలాంటి ఆడబిడ్డలకు 'మన చౌరాస్తా' దినపత్రిక ఆహ్వానం పలుకుతోంది. మీ చేతుల్లో రూపుదిద్దుకున్న రంగవల్లులను ప్రచురించే అవకాశం కల్పిస్తోంది. మీరు వేసే, వేయబోయే ముగ్గుతో పాటు మీ పాస్ ఫొటో ఈ కింది నంబర్‌కు వాట్సప్‌లో పంపిస్తే మేం ప్రచురిస్తాం..

**సెల్ : 8555 800 812**


నోట్ : ముగ్గు తెల్లకాగితంపై స్పష్టంగా ఉండాలి.





## భక్తిశ్రద్ధలతో మహా పడిపూజ

3 లో



# మౌనముని ఇక లేరు

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత


ప్రధాని మోదీతో సహా రాజకీయ ప్రముఖుల నివాళి

2 లో

www.manachourasta.com

General News

# మౌనముని ఇక లేరు



## భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కన్నుమూత

## ప్రధాని మోదీతో సహా రాజకీయ ప్రముఖుల నివాళి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** మాజీ ప్రధాని, కాంగ్రెస్ కురువృద్ధుడు మన్మోహన్ సింగ్ (92) గురువారం ఢిల్లీలోని ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లో తుది శ్వాస విడిచారు. వృద్ధాప్య సంబంధిత కారణాలతో ఆయన్ని కుటుంబీకులు ఆస్పత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. మన్మోహన్ సింగ్ మృతికి ప్రధాని మోదీతో సహా రాజకీయ ప్రముఖులందరూ నివాళులు అర్పించారు. భారత దేశానికి 14వ ప్రధాన మంత్రిగా పని చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్.. దేశంలో ఆర్థిక సంస్కరణల రూపశిల్పిగా గుర్తింపు పొందారు. పీవీ నరసింహరావు కేబినెట్ లో ఆర్థిక మంత్రిగా మన్మోహన్ సింగ్ పని చేశారు. ఆ సమయంలో దేశంలో ఆర్థిక సంస్కరణలు అమలు చేయడంలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. ఇక 2004లో నాటి యూపీఏ ప్రభుత్వ హయాంలో మన్మోహన్ సింగ్ దేశ ప్రధానిగా బాధ్యతలు చేట్టారు. దాదాపు దశాబ్దం పాటు ఆయన ఆ పదవిలో కొనసాగారు. మే 22, 2004న ప్రధాన మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సింగ్.. మే 26, 2014 వరకు వరుసగా రెండు పర్యాయాలు ఆ పదవిలో బాధ్యతలు చేపట్టారు. మొత్తం 3,656 రోజుల పాటు కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ ప్రోగ్రెసివ్ అలయన్స్ (యూపీఏ) ప్రభుత్వానికి నాయకత్వం వహించి, అత్యధిక కాలం పనిచేసిన మూడో ప్రధానిగా నిలిచారు.

సెప్టెంబర్ 26, 1932న పశ్చిమ పంజాబ్‌లోని గాహ్ గ్రామంలో(ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంది) జన్మించిన మన్మోహన్ సింగ్.. చండీగఢ్‌లోని పంజాబ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థిక శాస్త్రంలో మాస్టర్స్ చేశారు. అలాగే ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందారు. సింగ్ ప్రభుత్వ




సేవలో సుదీర్ఘమైన అనుభవం కలిగి ఉన్నారు. ఇందిరా గాంధీ హయాంలో 1971లో విదేశీ వాణిజ్య మంత్రిత్వ శాఖకు ఆర్థిక సలహాదారుగా బాధ్యతలు చేపట్టారు. 1972లో ఆర్థిక మంత్రిత్వ శాఖలో ముఖ్య ఆర్థిక సలహాదారుగా నియమితులయ్యారు. 1976 వరకు ఆ పదవిలో ఉన్నారు.

19761980 మధ్య మన్మోహన్ సింగ్ అనేక కీలక పదవులు చేపట్టారు. వీటిలో రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) డైరెక్టర్‌గా, ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ డైరెక్టర్‌గా, మనీలాలోని ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి ప్రత్యామ్నాయ గవర్నర్, ఆల్టర్నేట్ గా ఉన్నారు. ఇంటర్నేషనల్ బ్యాంక్ ఫర్ రీకన్‌స్ట్రక్షన్ అండ్ డెవలప్‌మెంట్ (ఐబీఆర్‌డీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్‌లో భారతదేశానికి గవర్నర్‌గా.. అలాగే ఆర్థిక మంత్రిత్వ శాఖలో ఆర్థిక వ్యవహారాల శాఖ కార్యదర్శిగా.. అటామిక్ ఎనర్జీ కమిషన్, స్పేస్ కమిషన్ రెండింటిలోనూ సభ్యుడి (ఫైనాన్స్)గా కూడా మన్మోహన్ సింగ్ పదవులు చేపట్టారు.

### గురువును కోల్పోయా..

**'మన్మోహన్ సింగ్ ప్రధానిగా భారత దేశాన్ని అపారమైన జ్ఞానం, సమగ్రతతో ముందుకు నడిపించారు. ఆయన వినయం, ఆర్థిక శాస్త్రంపై లోతైన అవగాహన దేశానికి స్ఫూర్తినిచ్చాయి. కౌర్, కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతి. నేను ఒక గురువు, మార్గదర్శిని కోల్పోయాన..' అని రాహుల్ గాంధీ ట్విట్టర్ 'ఎక్స్'లో సంతాపం తెలిపారు.**





### ప్రారంభోత్సవం..

**జనగామ జిల్లా పెంబర్తిలో ఏర్పాటు చేసిన తాజా టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, జనగామ డీసీసీ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వినియోగదారులకు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తూ అందరినీ మన్ననలు పొందాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు.**

**– మన చౌరాస్తా, జనగామ**



## క్రీడాకారులకు దుస్తుల పంపిణీ

**జనగామ, మన చౌరాస్తా :** చీఫ్ మినిస్టర్స్ కప్ 2024 క్రీడల్లో రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులుకు జనగామ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్ది వెంకటనారాయణ గౌడ్ క్రీడా దుస్తులను అందజేశారు. గురువారం కలెక్టరేట్ లో జరిగిన ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడల ఆధికారి వెంకటరెడ్డి, వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘ సభ్యులు మనోజ్ కుమార్, హనుమంతరావు, అశోక్, కుమార్, చందర్, శ్రీనివాస్, రమాదేవి, దిలీప్ కుమార్, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ ప్రధాన అర్చకుడి మృతి



**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లా లింగాలఘనపూర్ మండలం నెల్లుట గ్రామ శివారు శ్రీనివాస కాలనీ దాసాంజనేయ ఆలయ ప్రధాన అర్చకులు శ్రీమాన్ అద్దంకి తాతాచార్యులు (64) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. జనగామ జిల్లా పాలకుర్తి మండలం శాతపురానికి చెందిన తాతాచార్యులు 20 సంవత్సరాలుగా జనగామ పట్టణ ఏబీవీ కళాశాలలో సంస్కృత అధ్యాపకులుగా విధులు నిర్వర్తించారు. ఇటీవల కాలంగా ఆయన అనారోగ్యంతో బాధపడుతూ కన్నుముశారు. ఆయన పార్థివదేహానికి శ్రీనివాస కాలనీ అధ్యక్ష, కార్యదర్శులు చెట్టిపల్లి నరేందర్ రెడ్డి , పాశం శ్రీనివాస్ కార్యవర్గంతో పాటు ఏబీవీ జూనియర్ జూనియర్ కళాశాల యాజమాన్యం సంజీవరెడ్డి, నరసింహారావు, అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా నివాళులు అర్పించారు.

Local News



## చేర్యాలలో సీపీఐ శత జయంతి వార్షికోత్సవాలు

**చేర్యాల, మన చౌరాస్తా :** వంద సంవత్సరాల సుదీర్ఘమైన పోరాట చరిత్ర గలిగిన ఏకైక పార్టీ సీపీఐ మాత్రమేనని ఆ పార్టీ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యుడు అందె అశోక్ అన్నారు. సీపీఐ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం చేర్యాల మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో సిపిఐ పతాకాన్ని ఆవిష్కరించి కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. చేర్యాల మండల కేంద్రంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ జెండా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా భారత దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సీపీఐ అన్నారు. దేశంలో వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీలు కాంగ్రెస్, సీపీఐ మాత్రమేనన్నారు. దేశ స్వాతంత్ర్య పోరాటంలో కమ్యూనిస్టు యోధులు అనేక మంది త్యాగాలు చేశారని, జైలుకెళ్లారని, ప్రాణాలు సైతం తృణపాయంగా అర్పించారని చెప్పారు. భూమి కోసం, భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పార్టీ అనేక పోరాటాలు చేసిందన్నారు. నేటికీ కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం నిరంతర ఉద్యమాలు చేస్తోందని తెలిపారు. దున్నేవాడికే భూమి కావాలని 10 లక్షల ఎకరాల భూములు పేదలకు పంపిణీ చేసి 4500 మంది కమ్యూనిస్టులు ప్రాణం త్యాగం చేసిన గొప్ప చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. నిరంతరం స్థానిక సమస్యలతో పాటు అన్ని వర్గాల ప్రజల తరపున పోరాటాల నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాల నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, డివిజన్ నాయకులు జంగిలి యాదగిరి, కత్తుల భాస్కర్ రెడ్డి, పొన్నబోయిన మమత, కుడిక్యాల బాల్ మోహన్, గూడెపు సుదర్శన్, పొన్నబోయిన మహేందర్, నంగి కనకయ్య, సిద్దిరాం భద్రయ్య, మల్లిగారి నర్సింహులు, బూరుగు సత్తయ్య, నంగి కనకయ్య, వెలుగల యాదగిరి, బంగారు ప్రేమ్ కుమార్, బోయిని రాజు, ఎర్ర అశోక్, చేరాల స్వామి దాసు, మేనేపల్లి కిష్టయ్య, నంగి సత్తయ్య, బియ్య బాల రాజు, ఉడుత సత్యనారాయణ, దుబ్బాక బాల నర్సు, దుబ్బాక బుచ్చయ్య, దుబ్బాక ఎల్లవా, గాజుల గాజుల మూర్థండయ్య, మేడమైన బాల నర్సు, చాప స్వామి, వంగపల్లి వెంకటయ్య, కొక్కొండ సత్తయ్య, పొన్నబోయిన విఠలయ్య, ఎండీ. అజీమ్, కనుకయ్య, కనక రెడ్డి, లేగల అరుణ్, కొక్కొండ నాగరాజు, గర్నపల్లి సురేష్, కొక్కొండ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ బూత్ కమిటీ ఎన్నిక

**జనగామ, మన చౌరాస్తా :** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా జనగామ పట్టణంలోని 27వ వార్డులోని 257 పోలింగ్ బూత్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లగిశెట్టి వీరలింగం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్తా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌడ రమేష్, పట్టణ అధ్యక్షుడు అనిల్ గౌడ్, సభ్యత్వ ప్రముఖ్ గణపురం కార్తీక్, పట్టణ నాయకులు లగిశేట్టి వెంకటేశ్వర్లు, పులిగిల్ల చంద్రయ్య, అజయ్, సత్యం తదిరులు పాల్గొన్నారు.

## పుస్తె మెట్టెల అందజేత



**కొమురవెల్లి, మన చౌరాస్తా :** బీఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నాయకుడు బొంగు రాజేందర్ రెడ్డి కొమరవెల్లి మండలంలోని గురువన్నపేట గ్రామానికి చెందిన వోరుగంటి పద్మ కనకయ్య దంపతుల కూతురు కళ్యాణి వివాహానికి బుధవారంహాజరై పుస్తె మెట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ గురువన్న పేట గ్రామానికి చెందిన కనకయ్య కూతురు వివాహం చేయడానికి ఇబ్బంది పడుతున్నాడని తన దృష్టికి రావడంతో తనవంతు సాయం చేశానని తెలిపారు. కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు గురువయ్య గౌడ్, మకిలి కనకయ్య, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు బుడిగ రమేష్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎండి హర్షద్ఆలీ, యూత్ అధ్యక్షుడు ఉప్పరి సతీష్, మకిల్ నవీన్, తుక్కోజి ఎల్లయ్య, బాబు, రమణ, బోయిని దర్శనం, బుడిగ మహేష్, రమేష్, కిట్టు, పవన్ గౌడ్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుడిని పరామర్శించిన నాగపురి కిరణ్

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** జనగామ నియోజకవర్గం బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జంగిడి సిద్ధులు తండ్రి జంగిడి పర్శయ్య అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్ కుమార్ వారి నివాసానికి వెళ్లి పర్శయ్య పార్థివ దేహానికి నివాళులర్పించి, జంగిడి సిద్ధులను ఓదార్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నల్లగోని బాలకిషన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా బుచ్చయ్య, గుర్రపు బాలరాజు, బచ్చన్నపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహాత్మ చారి, కిషన్, బల్లేపు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.





## సర్వలకు కొమ్మూరి పరామర్శ

**జనగామ, మన చౌరాస్తా :** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ సర్వల నర్సింగ్ రావు సతీమణి సర్వాల లలిత గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్వల నర్సింగరావు పరామర్శించి ధైర్యంగా ఉండాలని, కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కొమ్మూరి వెంట పీసీసీ సభ్యుడు చెంచారపు శ్రీనివాస్రెడ్డి, జనగామ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, సీనియర్ నేత డాక్టర్ రాజమౌళి తదితరులు ఉన్నారు.

### ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను అరెస్టు

## అప్రజాస్వామికం : పల్లా



**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ఉద్యమ కారుడు, ఉస్మానియా ఉద్యమ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అరెస్ట్ చేయడం కేవలం కక్ష పూరిత రాజకీయమేనని జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. నిత్యం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా అన్ని విషయాల్లో పోరాటం చేస్తూ ప్రజలతో పాటు దళిత, గిరిజన సోదరులకు అండగా ఉంటున్నందుకు శ్రీనివాస్‌పై అన్యాయంగా దాదాపు 12సెక్షన్లు పెట్టారని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఎవరూ కూడా ఇలాంటి కేసులు పెట్టలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## భక్తిశ్రద్ధలతో మహా మండల పడిపూజ



**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల పట్టణంలోని అయ్యప్పస్వామి ఆలయంలో స్వామివారి అష్టమ మహామండల పడిపూజ మహోత్సవాన్ని ఆలయ కమిటీ అధ్యక్షులు తాటిపెల్లి శకుంతల ఆంజనేయులు గుప్త ఆధ్వర్యంలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాన్ని అర్మూర్ కు చెందిన బాల్యంపల్లి సుబ్బారావు గురుస్వామి వైభవంగా నిర్వహించారు. స్వామివారి మూలవిరాట్టుకు ఉదయం పంచామృతాభిషేషం, విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలోని వేదికపై గణపతి, లక్ష్మిదేవి సమేత అయ్యప్పస్వామి ఉత్సవమూర్తులను సాయంత్రం ఆశీనులు గావించి, ప్రత్యేకంగా అలంకరించారు. పడిపూజలో భాగంగా స్వామియే శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామికి మొక్కలు చెల్లించుకున్నారు. పూజలో అయ్యప్ప నామస్మరణ, భక్తులు ఆలపించిన భక్తి గీతాల పాటలు ఆకట్టుకున్నాయి. అయ్యప్ప శరణుఘోషతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. మహా మంగళహారతి నివేదన అనంతరం ఆలయ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో దీక్షధారులకు ,భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు ఆల్పాహారాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో, ఆలయ కమిటీ నిర్వాహకులు, అయ్యప్ప స్వాములు,భక్తులు పాల్గొన్నారు.

మన చౌరాస్తా
27.12.2024 శుక్రవారం




# స్టయిలిష్ అవతార్‌లో నాని

నేచురల్ స్టార్ నాని మోస్ట్ క్రేజీయస్ట్ మూవీ 'హిట్ : ద థర్డ్ కేస్'లో ఇంటెన్స్ క్యారెక్టర్‌లో కనిపిస్తున్నారు. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని యునానిమస్ ప్రొడక్షన్స్‌తో కలిసి వాల్ పోస్టర్ సినిమాపై ప్రశాంతి తిపిర్నేని నిర్మిస్తున్నారు. నాని ఈ చిత్రంలో అర్జున్ సర్కార్ గా కనిపించనున్నారు. ఈ చిత్రం క్రైమ్ థ్రిల్లర్‌గా ఉండనుంది. క్రిస్మస్ విషెస్ తెలియజేస్తూ మేకర్స్ బ్రాండ్ న్యూ పోస్టర్ ని రిలీజ్ చేశారు. నాని బ్లాక్ అండ్ బ్లాక్ అవుట్ ఫిట్‌లో సన్ గ్లాసెస్ ధరించి స్టయిలీష్ అవతార్‌లో కనిపించారు. బ్లాక్ హార్స్ కళ్ళెం పట్టుకొని డైనమిక్ లుక్‌లో కనిపించిన పోస్టర్ అదిరిపోయింది. బ్యాక్ గ్రౌండ్‌లో మంచుతో నిండిన మౌంటెన్ ల్యాండ్ స్కేప్ విజువల్ ఫీస్ట్ లా వుంది. ప్రస్తుతం ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం కాశ్మీర్‌లో జరుగుతోంది. ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ తో పాటు టాకీని చిత్రీకరిస్తున్నారు. ఈ చిత్రంలో శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తోంది. హిట్ 3 సినిమా మే 1, 2025న థియేటర్లలోకి రానుంది.

# Varsha
## Digitals

మీ పుట్టిన రోజు, పెళ్లిరోజుల శుభాకాంక్షలు.. నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డ్స్ మరియు క్యాలెండర్లను ఆకర్శనీయంగా డిజైనింగ్ చేయబడును.. వివరాలకు ఈ కింది నంబర్లను సంప్రదించండి.

**8555 800 812**
**9676 400 812**

